క్లుప్తంగా

చౌకచర్ల చెరువు చేపల వేలం వాయిదా



విడవలూరు: మండలంలోని చౌకచర్ల చెరువు చేపల వేలం పాటను స్థానిక సచివాలయంలో మత్స్యశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గతంలో చెరువు పాడుకున్న వారు ఇంకా రూ.1.54 లక్షలు చెల్లించాల్సి ఉండడంతో కొత్తగా వేలం పాటలో పాల్గొనేందుకు ఎవరూ ముందుకు రాలేదని ఆయన తెలిపారు. దీంతో చేపల వేలం పాటను వాయిదా వేసినట్లు చెప్పారు. త్వరలో మళ్లీ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వినోద్ వైఎస్సార్‌సీపీ నాయకులు ఓగు నాగేశ్వరావు, మురళీకృష్ణారెడ్డి మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విడవలూరు: విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా విడవలూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ సురేష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సబ్సిడీపై పెసర విత్తనాల పంపిణీ



పొదలకూరు : రైతులకు 30 శాతం సబ్సిడీపై ఐపీఎం 2–14 రకం పెసర విత్తనాలను అందజేస్తున్నట్లు ఏఓ ఏ వాసు శుక్రవారం తెలిపారు. పొదలకూరు, బిరదవోలు, ఇనుకుర్తి, మొగళ్లూరు, ఆర్‌వైపాళెం, తోడేరు, మరుపూరు, తదితర మెట్టప్రాంత గ్రామాల రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షానికి పెసర సాగు చేసే రైతులు ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని నగదు చెల్లిస్తే ఐదెకరాల వరకు విత్తనాలను అందజేస్తామని వివరించారు. పూర్తి వివరాలకు రైతుభరోసా కేంద్రాల్లోని వీఏఏలను సంప్రదించాలని సూచించారు.

వీఎస్‌యూ బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక



వెంకటాచలం: ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల బాస్కెట్ బాల్ పోటీలకు వీఎస్‌యూ జట్టును శుక్రవారం ఎంపిక చేశారు. కాకుటూరులోని విక్రమ సింహపురి వర్సిటీలో ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు నిర్వహించిన బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరంలో ప్రతిభకనబర్చిన 12 మంది క్రీడాకారులను జట్టుకు ఎంపిక చేశారు. వారిని వీఎస్‌యూ వీసీ జీఎం సుందరవల్లి అభినందించారు. బాస్కెట్ బాల్ పోటీల్లో సత్తా చాటి వీఎస్‌యూకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాపీ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్ కుమార్‌బాబు, డాక్టర్ కే సునీత, వై రవీంద్రమ్మ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డీఎంకు మూడు వినతులు

నెల్లూరు సిటీ: నగరంలోని నెల్లూరు – 1, 2 డిపోల పరిధిలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాలను మేనేజర్లు మురళీకృష్ణ, శివకేశవ్‌యాదవ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా శుక్రవారం నిర్వహించారు.

- పామూరు నుంచి తిరుపతికి బస్సును ఏర్పాటు చేయాలని ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి కోరారు. పల్లె వెలుగు బస్సుల లైవ్ ట్రాకింగ్‌లో తప్పులొస్తున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఒకటో డిపో మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు.
- స్లీపర్ బస్సులకు ఇద్దరు డ్రైవర్లను ఏర్పాటు చేయాలని సురేంద్రబాబు కోరారు. మైపాడు గేట్ మీదుగా పాత చెక్‌పోస్ట్, శెట్టిగుంటరోడ్డు, రైల్వేస్టేషన్ మీదుగా పీఎస్సార్ బస్టాండ్‌కు బస్సులను ఏర్పాటు చేయాలని ఇందుకూరుపేటకు చెందిన శర్వాణి నారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై చర్యలు చేపడతానని రెండో డిపో మేనేజర్ శివకేశవ్‌యాదవ్ హామీ ఇచ్చారు.

ధన్వంతరి జయంతి

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వీరరాఘవయ్య నాయీబ్రాహ్మణ కల్యాణ మండపంలో ధన్వంతరి జయంతిని వేలూరు రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యులు జయచంద్ర, రవీంద్రనాథ్ టాగూర్, సుమంత్, రమణమూర్తి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

వెంకటాచలం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు, జేసీఎస్ మండల కన్వీనర్ మందల వెంకటశేషయ్య పేర్కొన్నారు. వెంకటాచలంలోని ఇందిరమ్మ కాలనీ, కాకుటూరు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పార్టీ నాయకులతో కలిసి ప్రతి కుటుంబాన్ని పలకరించి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు పాలనలోని మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ప్రజలకు మేలు చేశానని నమ్మితేనే తనకు ఓటేసి మద్దతుగా నిలవాలని చెబుతున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని పేర్కొన్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను అన్ని విధాలా మోసం చేసి వారి చేత ఛీకొట్టించుకున్నారన్నారు. కానీ జగనన్న అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిపడేలా పాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. గత చంద్రబాబు పాలన, ప్రస్తుత జగనన్న జనరంజక పాలనకు మధ్య తేడాను ప్రజలు గమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మందా కవిత, వైస్‌ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కొణిదెన మోహన్‌నాయుడు, జెడ్పీటీసీ ప్లాట్లూరు సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు మందల పెంచలయ్య, షాజహాన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పొదలకూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని వైస్‌ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి అన్నారు. పొదలకూరు సచివాలయం బిట్–2 పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ వరకు వలంటీర్లు, గృహసారథులు ప్రతిరోజూ 20 ఇళ్లను సందర్శించి సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకోవాలని సూచించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. శ్రామిక నగర్, వినాయకమాన్యం కాలనీలకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకుని మా నమ్మకం నువ్వే జగన్ బుక్‌లెట్లను అందజేశారు. వైస్‌ఎంపీపీ సోమా అరుణ, ఎంపీడీఓ నగేష్‌కుమారి, సచివాలయ సెక్రటరీ షఫీ, సచివాలయ కన్వీనర్లు డీ విజయభాస్కర్‌రెడ్డి, టీ విష్ణువర్ధన్‌రెడ్డి, సోమా పద్మమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు జీ లక్ష్మీకల్యాణి, దస్తగిరి, వార్డుసభ్యులు విజయలక్ష్మి, పద్మమ్మ, అనూరాధ, నాయకులు అంజాద్, ప్రసాద్, వేమారెడ్డి, జీ వేణుగోపాల్‌రెడ్డి, రామిరెడ్డి, కాళిదాస్, ఆనందరావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



పొదలకూరులో సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మనుబోలు: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ చిట్టమూరు అనితమ్మ కొనియాడారు. మనుబోలు సచివాలయం–2లో సర్పంచ్ కంచి పద్మమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 2014 ఎన్నికల సమయంలో మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని దుయ్యబట్టారు. మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఎన్నికల వాగ్దానాలను వంద శాతం నెరవేర్చి అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, ఎంపీడీఓ ప్రసాద్, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, చిట్టమూరు అజయ్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, ముంగర రవీంద్రరెడ్డి, చల్లా నవకోటి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి

ముత్తుకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతికుంటుంబానికి లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ముత్తుకూరు–2 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వలంటీర్లు, గృహసారథులకు విజ్ఞప్తి చేశారు. మండల సచివాలయ కన్వీనర్ శివప్రసాద్, ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ వెంకటరమణయ్య, సూపరింటెండెంట్ లక్ష్మణకుమార్, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, షేక్ నవీద్‌బాషా, పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

తోటపల్లిగూడూరు: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఉప్పల శంకరయ్యగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఇస్కపాళెం సచివాలయం పరిధిలోని పాపిరెడ్డిపాళెంలో నిర్వహించిన 'ఏపీకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు, సర్పంచ్ కదురు సుబ్బయ్య, నాయకులు తిరవళ్లూరు ఈశ్వరయ్య, దద్దోలు వెంకటకృష్ణయ్య, తిరవళ్లూరు వెంకటేశ్వర్లు, రాయపు శీనయ్య, సంధ్యారాణి, శివయ్య, రాధయ్య, రాము, జనార్దన్, మోహన్, ధర్మేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు

కొడవలూరు: మండలంలోని నార్తురాజుపాళెంలో సచివాలయం–1లో ' ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించి సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.11.78 కోట్లు, జగనన్న గోరుముద్ద, వైఎస్సార్ కంటి వెలుగు, తదితర పరోక్ష ప్రయోజనాల ద్వారా రూ.3.50 కోట్ల లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. పాఠశాలలు, రహదారులు, సచివాలయాలు తదితర అభివృద్ధి పనులకు రూ.6.8 కోట్లను వెచ్చించినట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో సంక్షేమం, అభివృద్ధి ద్వారా మొత్తం రూ.21.38 కోట్ల మేర మేలు జరిగిందన్నారు. చరిత్రలో ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును గమనించి సీఎం వైఎస్ జగన్‌ను రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. అనంతరం నాయకులతో కలసి అధికారులు సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పీ సరోజనమ్మ, ఎంపీపీ జీ జ్యోతి, సర్పంచ్ బీ సుప్రియ, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, సచివాలయాల మండల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, సచివాలయాల కన్వీనర్లు ఎస్ మాణిక్యరావు, జీ జనార్దన్‌రెడ్డి, కృష్ణవేణి, నాయకులు ఎండీ కరిముల్లా, ఏ మోహనకృష్ణ, ఐ సునీల్‌రెడ్డి, సీహెచ్ శేషగిరి, చక్కా మనోహర్, ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం, ఎంఈఓ జీ వసంతకుమారి, ఏఓ లక్ష్మి, ఏపీఎం ఎస్ రుక్మిణి, పంచాయతీ కార్యదర్శి జీ జాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కోవూరు: స్థానిక సచివాలయం–2 పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకం లబ్ధిని వివరించారు. డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత, నాయకులు చిరంజీవి, మందా రవి, సచివాలయ కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు.



ముత్తుకూరులో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న నాయకులు



మనుబోలు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ అనితమ్మ



కోవూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి



కొడవలూరులో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ



టీపీగూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో..

నేడు మొలకలపూడిలో మంత్రి కాకాణి పర్యటన

వెంకటాచలం: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండలంలోని గుడ్లూరువారిపాళెం పంచాయతీ మొలకలపూడిలో శనివారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ యువజన విభాగ మండలాధ్యక్షుడు ఈపూరు రజనీకాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు గ్రామానికి చేరుకుని రైతులకు పట్టాల పంపిణీ చేస్తారని చెప్పారు.

కామాక్షితాయికి ప్రత్యేక పూజలు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి నిత్య కల్యాణంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ గిరికృష్ణ, చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యనాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు



విడవలూరు: మండలంలోని పీఆర్‌ఆర్ వీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదో ఆంధ్రా నేవి పీఓఎంఈ అల్లు ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఎంపికలను శుక్రవారం నిర్వహించారు. లెఫ్టినెంట్ కమాండర్ వినయ్‌రామచంద్రన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న 27 మంది విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపల్ బీ సుజాత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దేశానికి సేవ చేయాలనే ఆలోచన కలిగిన యువతకు ఎన్‌సీసీ మంచి వేదికన్నారు. ఎన్‌సీసీ యూనిట్ ఆఫీసర్ ఎస్‌కే న్యామతుల్లా, నీలేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం

–రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

కోవూరు: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వేగూరులో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో పాటు ఎంపీ వేమిరెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా గడప గడపకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్ ఏ కార్యక్రమం చేపట్టినా ఓ చరిత్ర అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న మంచిని గమనించి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసిందని విమర్శించారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని తెలిపారు. ఎక్కడా ఎవరి ప్రమేయం లేకుండానే వివిధ సంక్షేమ పథకాల ద్వారా లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు దేశ చరిత్రలో అమలు కాలేదన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. పార్టీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, డీఏఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, చంద్ర, మహేష్, అమర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, హరిప్రసాద్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నిరసింహులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేగూరులో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రసన్న

డ్రాగన్ ఫ్రూట్ తోటల పరిశీలన

పొదలకూరు: మండలంలోని ఇనుకుర్తి సోషల్ ఫారెస్ట్ నర్సరీ, ముదిగేడులోని డ్రాగన్ ఫ్రూట్ తోటలను పంచాయతీరాజ్ జాయింట్ కమిషనర్ కోన శశిధర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 సంవత్సరానికి సంబంధించి కొత్తగా ఉపాధి పనులను గుర్తించి కూలీలందరికి పనులు కల్పించాలన్నారు. ఉపాధి పనుల్లో భాగంగా నాలుగు లక్షల మొక్కలను నాటాల్సి ఉందన్నారు. నర్సరీల్లో అధిక సంఖ్యలో మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. రైతులు ఉద్యాన పంటల సాగులో భాగంగా పండ్ల తోటల పెంపకం చేపట్టేలా ఉపాధి కింద ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. నిమ్మతోటల సాగుతో పాటు కొత్త పంటల సాగుకు రాయితీలను అందజేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ వెంట డ్వామా ఏపీడీ శ్రీహరిరెడ్డి, ఎంపీడీఓ నగేష్‌కుమారి, ఏపీఓ మధుసూదన్‌రావు తదితరులు ఉన్నారు.



ముదిగేడులో డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలిస్తున్న శశిధర్‌రెడ్డి

నియామక పత్రాల అందజేత

నెల్లూరు (పొగతోట): జెడ్పీ కార్యాలయంలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించారు. ఈ మేరకు జూనియర్ సహాయకుడిగా ఒకరికి, ఆఫీస్ సబార్డినేట్లుగా ఆరుగురికి నియామకాలను కల్పిస్తూ ఉత్తర్వులను జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ శుక్రవారం అందజేశారు.



రోడ్ల పునర్నిర్మాణానికి నిధులు

ముత్తుకూరు: మండలంలో ఐదేళ్ల క్రితం నిర్మించి దెబ్బతిన్న 18 రోడ్లను పునర్నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయని అధికారులు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గండవరం సుగుణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సుబ్బారెడ్డి పాళెం–నారికేళపల్లిరోడ్డు, పోలంరాజుగుంట రోడ్డు, ముత్తుకూరు బీసీ కాలనీ–మామిడిపూడి రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాట్లాడుతూ, మండలంలో తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రూ.20 కోట్లతో 51 పనులు చేపట్టనున్నట్లు వివరించారు. వ్యవసాయాధికారి జ్యోత్స్నారాణి మాట్లాడుతూ ఈ నెల 13న నిర్వహించనున్న ఐఏబీ సమావేశం తరువాత సాగునీటి విడుదల విషయం స్పష్టమవుతుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణయ్య, హార్టీకల్చర్ డైరెక్టర్ దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ జయలక్ష్మి, ఎంపీడీఓ లక్ష్మణకుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గండవరం సుగుణ

హరిత దీపావళిని జరుపుకొందాం

కొడవలూరు: హరిత దీపావళిని జరుపుకొందామని నార్తురాజుపాళెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డీ ఓబులేసు పిలుపునిచ్చారు. నేషనల్ గ్రీన్ కోర్ డే సందర్భంగా నార్తురాజుపాళెంలో ఉన్నత పాఠశాలలో హరిత దీపావళిపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దీపావళికి టపాకాయలు కాల్చడం మన సంప్రదాయం కాదన్నారు. దీపాలను మాత్రమే వెలిగించి దీపావళి జరుపుకోవాలన్నారు. టపాకాయలు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీసీ కోఆర్డినేటర్ కే భక్తవత్సలబాబు, ఉపాధ్యాయులు చిట్టిబాబు, రఫీఅహ్మద్, ఎస్ మల్లికార్జున, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం ఓబులేసు

ఘనంగా మంత్రి కాకాణి జన్మదిన వేడుకలు



పొదలకూరులో రక్తదానం చేస్తున్న యువత

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకని పొదలకూరులోని షాదీమంజిల్‌లో గూడూరు ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 100 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. నర్సారెడ్డికాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. మరుపూరు పాఠశాలలో వైస్‌ఎంపీపీ వేణుంబాక చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సురేష్‌కుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, సచివాలయ కన్వీనర్లు ఎస్‌కే అంజాద్, బీ భారతమ్మ, సతీష్‌రెడ్డి, పార్టీ మండల యువత అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

ముత్తుకూరు: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. 275 మంది యువకులు రక్తదానం చేశారు. పైనాపురం పంచాయతీలోని దేవరదిబ్బ గిరిజనకాలనీలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ గండవరం సుగుణ, జెడ్పీటీసీ వెంకటరమణయ్య, ఎంపీటీసీలు విజయకుమార్‌రెడ్డి, నవీద్‌బాషా, పోలిరెడ్డి చిన్నపరెడ్డి, సర్పంచ్‌లు అలపాక శ్రీనివాసులు, పెంచలప్రతాప్, లక్ష్మి, పాల్గొన్నారు.

మనుబోలు: స్థానిక ఎస్సీ సంక్షేమ బాలికల, బాలుర వసతి గృహాల్లోని విద్యార్థులకు జేసీఎస్ మండల కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా మందిరం వద్ద అన్నదానం చేశారు. జట్లకొండూరులో అంగన్‌వాడీ చిన్నారులకు ఉపసర్పంచ్ ఆవుల తులసీరాం గ్లాసులు పంపిణీ చేశారు. ఎంపీపీ వజ్రమ్మ, జెడ్పీటీసీ అనితమ్మ, ఎంపీటీసీ రాజేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పంచారు. కోడూరులోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు కావలిరెడ్డి రంగారెడ్డి అన్నదానం చేశారు. జెడ్పీటీసీ శేషమ్మ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శంకరయ్యగౌడ్, జేసీఎస్ మండల కన్వీనర్ సురేంద్రబాబు, ఏఎంసీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యంగౌడ్, మాజీ జెడ్పీటీసీ చిరంజీలగౌడ్, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.



ముత్తుకూరులో రక్తదానం చేస్తున్న యువత



తోటపల్లిగూడూరులో..



మనుబోలులో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ